## ప్రజల మాట ప్రగతి బాట

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

# వివేకానంద్ గెలుపు కోరుతూ ఏకగ్రీవ తీర్మానాలు



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గెలుపు కోరుతూ ఏకగ్రీవంగా ప్రమాణం చేస్తున్న జగద్గిరిగుట్ట కురుమ సంఘం ప్రతినిధులు



కుత్బుల్లాపూర్ డివిజన్‌లో కేపీ వివేకానంద్‌కు పువ్వులు చల్లి, మంగళహారతులతో స్వాగతం తెలుపుతున్న మహిళలు

కుత్బుల్లాపూర్, అక్టోబర్18: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గెలుపును కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ఆయా సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కుల సంఘాలు సంపూర్ణంగా తమ మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తీర్మాణాలను చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను గెలిపించుకొని హాట్రిక్‌ను సాదించేలా సైనికుల్లా పని చేస్తామని ముందుకు వస్తున్నారు.

● జగద్గిరిగుట్ట డివిజన్ శివనగర్ పరిధిలోని రాధాకృష్ణ కురుమ సంఘం అసోషియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఏకగ్రీవంగా తీర్మాణం చేసి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అంజనేయులుయాదవ్, మాణిక్, పండరి, శివ, విట్టల్, జి.అంజనేయులు, మల్లేశ్, నర్సింహులు, తుకారం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

● 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేస్-2, శ్రీరామ్‌నగర్, బాపునగర్, సంజీవయ్యనగర్, రామకృష్ణ నగర్‌ల సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్వచ్ఛందంగా తమ సంపూర్ణ మద్దతును తెలిపేందుకు స్థానిక మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్, బొడ్డు వెంకటేశ్వర్‌రావుల సమక్షంలో ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఏకగ్రీవ తీర్మాణాన్ని ఎమ్మెల్యేకు అందించి గెలుపుకు కృషి చేస్తామని ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, పార్టీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, పార్టీ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, కార్యదర్శి సత్తిరెడ్డి, అజయ్, వెంకటేశ్, మహేశ్, పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి..

● బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి చేరికలు
● పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్/దుండిగల్,అక్టోబర్18: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారిని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కుత్బుల్లాపూర్ 131 డివిజన్ దత్తాత్రేయనగర్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు సుమారు 100 మంది కార్యకర్తలు, 129 సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన ఆయా పార్టీల నుండి సుమారు 50 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తానని, నియోజకవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మరోసారి అవకాశం కల్పించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయనగర్ కాలనీ అధ్యక్షులు బుడుగే జంగన్న, ఉత్తరయ్య, ఎల్లేశ్, స్టీఫెన్, జానీ, రవి, అశోక్, సూరారం రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన ఎస్.శ్రీను, నాయుడు, దుర్గప్రసాద్, పెద్దిరాజు, తేజ, వెంకట్‌రావు, చోటు, వెంకటేశ్, రఘు, ఎన్.వెంకటేశ్, వినయ్, రాజులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు. పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ డివిజన్‌లో ఆయా పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరిన కార్యకర్తలను ఆహ్వానించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



సూరారం డివిజన్ నుంచి ఆయా పార్టీలకు చెందిన పలువురిని బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

# కుత్బుల్లాపూర్ కాంగ్రెస్‌లో ముసలం..

● టికెట్ దక్కకపోవడంతో అలకబూనిన భూపతిరెడ్డి
● నాలుగైదు రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరం..
● సముదాయిస్తున్న నేతలు

దుండిగల్,అక్టోబర్18: కుత్బుల్లాపూర్ కాంగ్రెస్‌లో ముసలం నెలకొంది. టికెట్టు ఆశించి దక్కకపోవంతో భంగపడిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అలకబూనారు. కొలన్ హన్మంతరెడ్డిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. దీంతో అధిష్టానంలో కలవరం మొదలయ్యింది. భవిష్యత్‌లో నర్సారెడ్డి భూపతిరెడ్డికి పార్టీలో తగిన ప్రాధాన్యతను కల్పిస్తామని నేతలు బుజ్జగిస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌కు చెందిన నర్సారెడ్డి భూపతిరెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి క్రీయాశీలకంగా పని చేస్తున్నారు. అప్పటికే మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్‌లో ఖాళీ కావడంతో రేవంత్‌రెడ్డితో సన్నిహితంగా మెలుగుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ టిక్కెట్ తనకే దక్కుతుందనే నమ్మకంతో నియోజకవర్గం అంతటా కలయి తిరుగుతూ గత కొన్నాళ్లుగా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీలో క్రీయాశీలకంగా పని చేస్తున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎంపీపీ కొలన్ హన్మంతరెడ్డి బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి కొలన్ హన్మంతరెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డిలు పోటాపోటీగా కార్యక్రమాలు చేపట్టారు. టిక్కెట్టు తనకే వస్తుందంటే తనకే వస్తుందని ధీమాతో ముందుకెళ్లారు. అయితే ఎమ్మెల్యే టిక్కెట్ తనకే వస్తుందని ధీమాగా ఉన్న నర్సారెడ్డి భూపతిరెడ్డిని కాదని అధిష్టానం కొలన్ హన్మంతరెడ్డికి టిక్కెట్టు ఖరారు చేసింది. దీనికి సంబంధించిన జాబితాను ఈ నెల 15న విడుదల చేసిన జాబితాలో కొలన్ హన్మంతరెడ్డి పేరును ఖరారు చేయడంతో ఖంగుతిన్న భూపతిరెడ్డి అధిష్టానంపై తీవ్ర అసంతృప్తికి గుర్రై అలకబూనారు. నాటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. విషయం గ్రహించిన పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలకు పూనుకున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం భౌరంపేటలోని ఆయన కార్యాలయం వద్దకు వెళ్లిన కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు నర్సారెడ్డి భూపతిరెడ్డిని బుజ్జగించినట్లు సమాచారం.

### కాంగ్రెస్ పార్టీకి జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడు సంపత్‌గౌడ్ రాజీనామా

**నేడు బీఆర్‌ఎస్‌లో చేరేందుకు సిద్ధం..**

కుత్బుల్లాపూర్,అక్టోబర్18: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూదుల సంపత్‌గౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం పార్టీ సభ్యత్వంతో పాటు డివిజన్ అధ్యక్ష పదవీకి రాజీనామా చేసిన్నట్లు ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్‌లో జరుగుతున్న పలు సంఘటనలతో విసుగు చెంది, ప్రజలకు చేరువలో ఉంటూ, ఎనలేని సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరేందుకు సిద్ధం అయిన్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఉదయం జీడిమెట్ల డివిజన్‌లో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో తన అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరేందుకు సిద్ధం చేసుకున్నాని తెలిపారు.

---

### ప్రజాఆశీర్వాద సభకు తరలివెళ్లిన గులాబీ నేతలు



మేడ్చల్‌లో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. పేట్ బషీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయం నుండి కార్యకర్తలు సుమారు 500కార్లు, బైక్‌లపై పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్,అక్టోబర్18

### నేడు విద్యుత్ మరమ్మతులు

దుండిగల్,అక్టోబర్18: బౌరంపేట్ సబ్‌స్టేషన్ పరిధి 11కేవీ బాలాజీ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ సాయికిరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శంభీపూర్, మహేశ్వరం ప్రాంతాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

**బాస్కెట్‌బాల్ పోటీలలో ద్వితీయ బహుమతి**

### అభినందించిన ప్రిన్సిపాల్



జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ కళాశాల విద్యార్థులు ఎంజీఐటీలో జరిగిన బాస్కెట్‌బాల్ పోటీలలో ద్వితీయ బహుమతిని గెలుచుకోగా.. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయకుమార్‌రెడ్డి, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ఎన్.దిలీప్ లు, కోచ్ ఎన్.అశోక్ తో పాటు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. చదువులతో పాటు క్రీడల్లో నైపుణ్యాలను సాధించి ఉన్నతంగా ఎదగాలన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 18

### దసరా ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన



కొంపల్లి ఊరచెరువు గట్టపై రావణాసురుని వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కౌన్సిలర్ చింతల రవీందర్‌యాదవ్

కుత్బుల్లాపూర్,అక్టోబర్18: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాయల్ పార్క్ ఊరచెరువు కట్టపై జరుగనున్న దసరా ఉత్సవాల ఏర్పాట్లను బుధవారం స్థానిక చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కౌన్సిలర్ చింతల రవీందర్ యాదవ్‌లు సందర్శించి పరిశీలించారు. పండుగ సమయంలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడంతో పాటు సంతోషకరమైన వాతావరణంలో వేడుకలను జరుపుకోవడంతో పాటు రవణాసూర వదను సందర్శించేందుకు అన్నీ ఏర్పాట్లు చేయాలని కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఖైరతాబాద్, అక్టోబర్ 18 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బేగంపేట రసూల్‌పురాలోని ఇందిరమ్మనగర్‌కు చెందిన సయ్యద్ బాబా (42) ఈఎస్‌ఐ దవాఖానలో చికిత్స పొందుతున్న అతడి అత్తను చూసేందుకు బైక్‌పై బయలుదేరాడు. బేగంపేట ఫ్లై ఓవర్ వద్ద ఓ కారు వేగంగా వచ్చి అతడి బైకు ఢీకొట్టగా తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు.